# పునర్వినియోగ వస్తువులను ప్రోత్సహించాలి : ఎంపీడీవో శర్మ



**శంఖవరం , మార్చి 15 ( ప్రభాతవార్త ) :**

స్వర్ణాంధ్ర స్వచ్ఛ దివస్ సాధనకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పునర్ వినియోగ వస్తువులను ప్రతి ఒక్కరు ప్రోత్సహించాలని శంఖవరం ఎంపీడీవో ఎస్ ఎస్ శర్మ పేర్కొన్నారు. ప్రతి నెల మూడో శనివారం నిర్వహించే స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని శంఖవరం కత్తిపూడి అన్నవరంతోపాటు పలు గ్రామపంచాయతీలో నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత తోనే సంపూర్ణ ఆరోగ్యాన్ని సాధించవచ్చని పారిశుధ్య నిర్వహణ బాధ్యత పంచాయతీ కార్మికుల దే కాదని ప్రతి ఒక్కరి బాధ్యతని ఆయన స్పష్టం చేశారు. దేశవ్యాప్తంగా స్వచ్ఛభారత్ కోసం ప్రధాని పిలుపునిస్తే రాష్ట్రంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర పేరుతో ముఖ్యమంత్రి పిలుపునిచ్చారని ఆయన పేర్కొన్నారు .ఈ ఓ పి ఆర్ డి వాడరేవు చక్రవర్తి మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యంగా ఉండాలంటే స్వచ్ఛత అనేది మన వ్యక్తిగతంగా ప్రారంభం కావాలని ప్రతి ఒక్కరు స్వచ్ఛత ఉద్యమంగా తీసుకుని ఆరోగ్యాన్ని పెంపొందించుకునే విధంగా మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అనంతరం పంచాయతీ పరిధిలో సింగిల్ యూ ప్లాస్టిక్ నిషేధం పునర్వినియోగ వస్తువులను ప్రోత్సహించండి అని నినాదంతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం సచివాలయం సిబ్బంది, అంగన్వాడి సిబ్బందితో కలిసి మానవహారం నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు. షాపులు వద్దకు వెళ్లి స్వచ్ఛ భారత్ పై అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ శెట్టిబత్తుల కుమార్ రాజా, ఐసిడిఎస్ సిడిపిఓ పద్మావతి, ఐసిడిఎస్ సిబ్బంది అంగన్వాడి సిబ్బంది సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.




తూర్పుగోదావరి, కాకినాడ
డా.బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త




# రెల్లి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి : రెల్లికుల సంక్షేమ సేవా సంఘం కన్వీనర్ అల్లం కిషోర్

**పిఠాపురం , మార్చి 15 ( ప్రభాతవార్త ) :**

రెల్లి కులస్తులకు, కార్పోరేషన్ ఏర్పాటు చేసి నిధులు కేటాయించాలని,చైర్మన్, డైరెక్టర్లను నియమించాలని రెల్లికుల సంక్షేమ సేవా సంఘం కన్వీనర్ అల్లం కిషోర్ కోరారు. ఇందులో భాగంగానే శనివారం కుమారపురం గ్రామంలో గల గోకుల్ గ్రాండ్ హొటల్ నందు ఎమ్మెల్సీ హరిప్రసాద్, జనసేన పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె నాగేంద్రబాబులకు ఆయన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అల్లం కిషోర్ మాట్లాడుతూ ఉషా మెహ్రా కమిషన్, రామచంద్ర కమిటీ సిఫార్సులను అమల్లోకి తీసుకువచ్చి రెల్లి కులస్తులకు న్యాయం చేయాలన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుండి నేటి వరకు ఎస్సీ రిజర్వేషన్లో రెల్లి కులస్తులకు ప్రభుత్వ రాయితీలలో ఎటువంటి ప్రాధాన్యత లేకపోవడంతో అభివృద్ధి చెందలేదన్నారు. విద్య, ఉపాధి, ఉద్యోగ ఆర్థిక అభివృద్ధిలో సంక్షేమ రంగాలలో ప్రాధాన్యత లేకపోవడంతో రెల్లి కులస్తు లు వెనకబడ్డారన్నారు. రాజకీయ



రంగాలలో సముచిత స్థానం లేక స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుండి చట్ట సభలలో రెల్లీల ప్రస్థావనే తీసుకురావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తాము పారిశుధ్య కార్మికులు, స్వీపర్లుగా అరకోర జీవితం అనుభవిస్తూ బ్రతుకు తెరువు లేక స్కావెంజర్లు, సెప్టిక్ ట్యాంక్లలో మానవ మల మూత్రాలు ఎత్తి పోస్తూ, హీనాతి హీనమైన జీవితాన్ని గడుపుతున్నామని, తమను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక ప్యాకేజీ తో పాటు ప్రత్యేక ప్రాధాన్యత కల్పించాలన్నారు. రిజర్వేషన్లో 5 శాతం కేటాయించాలన్నారు. బ్రతు కు తెరువు లేక అనేక వృత్తులు చేస్తూ అనేక కష్టాలు పడుతూ జీవనం సాగిస్తున్న తమకు ఎటువంటి గుర్తింపు లేదన్నారు. అర్హులైన వారికి ఇళ్ల స్థలాలు ఇచ్చి తమను ఆదుకోవాలని కోరారు.

# చట్టంపై అవగాహనతో లక్ష్యం నెరవేరుతుంది : డిసిఎస్ఓ ఉదయ భాస్కర్

**కోనసీమ బ్యూరో , మార్చి 15 ( ప్రభాతవార్త ) :**

వినియోగదారుల రక్షణ చట్టంపై ప్రజల్లో చైతన్యం వచ్చినప్పుడే చట్టం లక్ష్యం నెరవేరుతుందని జిల్లా పౌర సరఫరాల అధికారి అడపా ఉదయ భాస్కర్ తెలిపారు. శనివారం కలెక్టరేట్లో వినియోగదారుల దినోత్సవం, స్టాల్స్ ప్రదర్శన, గ్యాస్ వినియోగం పై అవగాహన ప్రతిజ్ఞ సన్మాన కార్యక్రమాలను నిర్వహించారు. ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవాన్ని పురస్కరిం చుకుని ఆయనమాట్లాడుతూ మనిషి సమగ్ర వికాసానికి న్యాయ పరిజ్ఞానం అవ సరం అవుతుందని. సమాజంలో ప్రజలు ఉత్తమ వినియోగదారు లుగా ఉండాలంటే చట్టా లను ఆయుధాలుగా ఉపయోగించుకోవాలన్నారు. ప్రతి వస్తువు కొనుగోలు సమయంలో తప్పనిసరి గా బిల్లు పొందాలని సూచించారు. మార్కెట్లో వ్యాపారులు చేసే మోసాలు గుర్తించి వాటిపై పోరాటం చేయడానికి బిల్లు ఆధారంగా ఉన్న అవ కాశాలు సద్విని యోగం చేసుకోవాలన్నా రు. లోపాలు ఉన్న వస్తువులు కొనుగోలు చేసిన సమయంలో వాటి వల్ల





వినియోగదా రుడు నష్టపోతే దానిని ప్రశ్నిం చడానికి ఉన్న చట్టాలు ఉపయోగించు కోవాల న్నారు. మనుషులు ఉపయోగించే ప్రతి వస్తువును పరీక్షించి నాణ్యత తెలుసుకోవడం చాలా ముఖ్యమని. ఎలాంటి వస్తువు అయినా సక్రమంగా లేకపోతే అలాంటి వస్తువు ఉత్పత్తి చేసిన కంపెనీపై పోరాటం చేసే, హక్కు వినియోగ దారు డికి ఉందన్నారు. నాణ్యత లేని ఉత్పత్తులు, తప్పు డు ప్రకటనలు, అధిక ధరలు, సరైన సేవలు అందక పోవడం తదితరాల్లో పరిహారం కోసం వినియో గదారుల రక్షణ చట్టం- 2019 అమలులో ఉందన్నారు. దీనిపై ప్రతి ఒక్కరికీ అవగాహన అవసరమన్నారు. ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం 1983లో పౌరుల చర్యను సమీకరించడానికి ఉద్భ వించిందన్నారు. డబ్బులు చెల్లించాక ఏదైనా వస్తువు సేవను పొందే హక్కు వినియో గదారునికి పూర్తిగా ఉంటుంది వారిని మోసగించిన తప్పుదోవ పట్టించిన వినియోగ దారులకు అండగా ఈ చట్టం నిలిచి వివాదాలను పరిష్కరిస్తుందన్నారు. నిబంధనల ప్రకారం మనం ఎవరిమీదై తే ఫిర్యాదు చేశామో వా రు నోటీసులు అందుకు న్న 90 రోజుల్లోగా తీర్పు నివ్వాలన్నారు. వినియో గదారుడి హక్కు అడిగి తేనే దక్కునన్నారు తమ అవసరాలను బట్టి ప్రతిఒక్కరూ మార్కెట్తో సంబంధం కలిగి ఉంటూ కష్టపడి పనిచేసి చాలీ చాలని జీతంతో ఇంట్లోకి కావల్సిన వస్తువులను కొంటారన్నారు. కానీ ప్రస్తుత సమాజంలో ప్రతిదీ కల్తీ, నాసిరకం వస్తువులు, తూకంలో మోసాలు, నకిలీ సరకుల అమ్మకాలు, ప్రకటనల హోరుతో మోసగించడం. వీటికి తోడు ఆన్లైన్ మోసాలు ఇలా లాభా ర్జనే లక్ష్యంగా వ్యాపార లావాదేవీలు జరుగుతు న్నాయన్నారు. వస్తువుల నాణ్యత, సామర్థ్యం, స్వచ్ఛత, ధర, మన్నికకు సంబంధించిన పొందే హక్కు ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల మేనేజర్ బాల సరస్వతి,తూనికలు కొలతలు కంట్రోలర్ రాజేష్, జిల్లా వ్యవసాయ అధికారి బోసు బాబు,డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ వాడకం..క్యాన్సర్కు కారకం : ఎమ్మెల్యే బత్తుల





**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, మార్చి 15 ( ప్రభాతవార్త ) :**

పర్యావరణ పరిరక్షణ తోనే మెరుగైన ఆరోగ్యవంతమైన సమాజం నిర్మాణమౌతుందన్నారు. ప్లాస్టిక్ వాడకం వల్ల క్యాన్సర్ బారిన పడే ప్రమాదం ఉందని అందుకే ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ పిలుపు ని చ్చారు. స్వర్ణ ఆంధ్రా - స్వచ్ఛ దివస్ రాజమహేంద్రవరం పుష్కర్ ఘాట్ లో శనివారం జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మనం వాడిపడేస్తున్న ప్లాస్టి క్ కవర్లు,ఉపకరణాలు పర్యావరణాన్ని కాటు వేస్తున్నాయి. డ్రైనేజీలు ప్లాస్టిక్ వ్యర్థాలతో నిండిపోతున్నాయన్నారు. ప్లాస్టిక్ సంచులు ఫ్యాషన్ అనుకుంటూ, వస్త్రం, నారతో చేసిన చేతి సంచులను పక్కన పడేసి రకరకాల జబ్బులను కొని తెచ్చుకుంటున్నామన్నారు. ప్యాకింగ్ చేసి విక్రయిస్తున్న వస్తువులన్నీ ప్లాస్టిక్ సంచులు, కవర్లలోనే ఉంటున్నాయి. ప్రస్తుతం అంతా ప్లాస్టిక్మయమవుతుందని పేర్కొన్నారు. రోజురోజుకీ అత్యంత దారుణంగా ప్లాస్టిక్ వాడకం పెరిగిపోతుందని , అది ప్రమాదం అని తెలిసిన సులువు గా అయిపోతుంది కదా అని ఏమీ కాదులే అని నిర్లక్ష్యం వహించి ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారని , వేడి వేడి ఆహార పదార్ధాలు ప్లాస్టిక్ కవర్లో వేయడం వల్ల ఆ ప్లాస్టిక్ కరిగిపోయి క్యాన్సర్ గా మారి మనిషి ప్రాణాన్ని తీస్తుందని, దయచేసి ప్లాస్టిక్ వాడకాన్ని మానేయాలని ప్రతి ఒక్కరూ కూడా భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని మానవ మునుగడ అంతరించిపోకుండా ఆలోచించి ప్లాస్టిక్ నిర్మూలన వైపుకు అడుగువేద్దాం పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేద్దామన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన, తెలుగుదేశం, బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# గుండె పోటుతో జనసైనికుడు మృతి

**అమలాపురం ,మార్చి 15 ( ప్రభాతవార్త )**

ఎంతో ఉత్సాహం తో వెళ్ళిన ఆ యువకుడు ఆకస్మిక మృత్యు వాతపడడంతో అమలాపురం జనసేన లో విషాదఛాయలు అలుముకున్నాయి. ఈదరపల్లికి చెందిన అడపా దుర్గాప్రసాద్ (చిన్న) జనసేన ఆవిర్భావ సభకు పిఠాపురం వెళ్ళి తిరిగి బస్సులో వస్తూ గుండెపోటు తో ప్రాణాలు కోల్పోయారు. ఎంతో ఉత్సాహం తో తిరిగే చిన్న ప్రాణాలు కోల్పోవడంతో ఆ కుటుంబం కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. ఈ సంఘటన తో జనసేన కార్యకర్తలు దిగ్భ్రాంతికి గురయ్యారు. పి గన్నవరం ఎంఎల్ఏ గిడ్డి సత్యనారాయణ, జిల్లా జనసేన అధ్యక్షుడు బండారు శ్రీనివాస్, మున్సిపల్ ప్రతిపక్ష నేత ఏడిద శ్రీనివాస్,నాయకులు కల్వకొలను తాతాజీ, లింగోలు పండు,మైపాల తాతాజీ, ఆర్ డి ఎస్ ప్రసాద్, పెదకాపు తదితరులు ఆ కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. తమవంతు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. చిన్న పార్టీ కి అందించిన సేవలను గుర్తు చేసుకున్నారు.

# మందేశ్వర స్వామి ఆదాయం రూ 1,72,446లు



**కొత్తపేట రూరల్ , మార్చి 15 ( ప్రభాతవార్త ) :**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, కొత్తపేట మండలం, మందపల్లి గ్రామంలో వేంచేసియున్న శ్రీ మందేశ్వర స్వామికి శనివారం రూ 1,72,446లు ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి, ఉప కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు తెలిపారు. తైలాభిషేకములు ద్వారా రూ. 1,35,825 లు అన్న ప్రసాదం విరాళాలుగా రూ.36,621 లు మొత్తం రూ.1, 72,446లు ఆదాయం వచ్చిందన్నారు. భక్తుల అధిక సంఖ్యలో పాల్గొని తైలాభిషేకం చేసి స్వామివారిని దర్శించుకున్నారు.

# మహిళల ఆర్థిక స్థితిగతులను మెరుగు పరచిన డ్వాక్రా సంఘాలు : ఎమ్మెల్యే బండారు సత్యానందరావు

**- రావులపాలెంలో ఉన్నతి రుణాల చెక్కులు పంపిణీ**

**రావులపాలెం,మార్చి 15 ( ప్రభాతవార్త)**

నాడు ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రారంభించిన డ్వాక్రా గ్రూపులు నేడు విశిష్ట ఫలితాలను ఇవ్వడంతో పాటు మహిళల ఆర్థిక స్థితిగతులను మెరుగు పర్చేందుకు దోహదపడ్డాయని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. రావులపాలెం కొత్తకాలనీలో మండల మహిళా సమాఖ్య కార్యాలయం వద్ద శనివారం జరిగిన కార్యక్రమంలో 2024-25 సంవత్సరానికి శ్రీనిధి ద్వారా 356 స్వయం సహాయక సంఘాల్లోని 1921 మంది మహిళలకు మంజూరైన రూ.10 కోట్ల చెక్కును సమాఖ్య ప్రతినిధులకు, పిఎం అజయ్ (ప్రధాన మంత్రి అనుసూచిత్ జాతి అభ్యుదయ యోజన పథకం) ద్వారా నలుగురు లబ్ధిదారులకు రూ.8 లక్షల వడ్డీలేని ఉన్నతి ఋణాల చెక్కును ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రావులపాలెం మండల మహిళా సమాఖ్య



పరిధిలో 1017 స్వయం సహాయక సంఘాల మహిళలు రూ.82.38 కోట్ల బ్యాంకు రుణాలు పొందారని వాటిని వ్యాపారం,చిన్న పరిశ్రమలు ఏర్పాటు చేసుకుని ప్రతీ మహిళా పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు. మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్ది, అన్ని రంగాల్లో భాగస్వాములను చేసేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని సత్యానందరావు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్త్రీ నిధి ఏజిఎం ప్రసన్నకుమారి, కొత్తపేట క్లస్టర్ స్త్రీ నిధి మేనేజర్ సురేంద్ర, ఏపీఎం అలివేలు మంగమ్మ, జెడ్పీటీసీ కుడుపూడి శ్రీనివాసరావు, టీడీపీ మండల అధ్యక్షుడు గుత్తుల పట్టాభి రామారావు, మైగాపుల గురవయ్య, నందం సత్యనారాయణ, జక్కంపూడి వెంకటస్వామి, పడాల బులి కొండారెడ్డి, సిసి విజయ్ , మండల సమాఖ్య అధ్యక్షురాలు దేవి పార్వతి, డ్వాక్రా సంఘాల మహిళలు, విఓఏలు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ బడ్జెట్ సమావేశంలో రూ 70 లక్షలు మిగులు బడ్జెట్కు ఆమోదం





**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, మార్చి 15 ( ప్రభాతవార్త )**

2025-26 ఆర్థిక సంవత్సరానికిరూ 70 లక్షలు మిగులుతో రూ 1014 కోట్ల బడ్జెట్ ను తూర్పుగోదావరి జిల్లా ప్రజా పరిషత్ ఆమోదించింది. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రజా పరిషత్ బడ్జెట్ సర్వసభ్య సమావేశం శనివారం ఉదయం జడ్పీ సమావేశ హాలులో చైర్మన్ విప్పర్తి వేణు గోపాలరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో 2024-25 సంవత్సరానికి సవరించిన బడ్జెట్ ను, 2025-26 ఆర్థిక సంవత్సరానికి అంచనా బడ్జెట్ ను చర్చించి ఆమోదించారు. 2024-25 సంవత్సరానికి సవరించిన ఆదాయంరూ 846.60 కోట్లు, సవరించిన వ్యయంరూ 845.95 కోట్లు తో రూ 65 లక్షల మిగులుతో రివైజ్డ్ బడ్జెట్ ను ఆమోదించారు. అలాగే రానున్న 2025-26 ఆర్థిక సంవత్సరానికి అన్ని పద్దులు కలుపుకుని మొత్తం ఆదాయ అంచనారూ 1013.80 కోట్లు కాగా, అన్ని పద్దుల క్రింద అంచనా వ్యయంరూ 1013.10 కోట్లతో, రూ 70 లక్షలు మిగులు బడ్జెట్ ను సర్వ సభ్య సమావేశం ఆమోదించింది. ఆదాయంలో జడ్పి సాధారణ నిధులు రూ 28 కోట్లు, ప్రభుత్వం నుండి కేటాయించే శాలరీ గ్రాంటులు రూ 10.48 కోట్లు, నిర్దిష్ట ప్రయోజన గ్రాంట్లురూ 46.09 కోట్లు, డ్వామా, గ్రామీణ నీటి సరఫరా, ఇతర శాఖల ద్వారా వచ్చే గ్రాంట్లురూ 922.39 కోట్లుగా ఉన్నాయి. జడ్పీ సాధారణ నిధుల నుండి షెడ్యూల్ కులాల సంక్షేమానికి 15 శాతం కేటాయింపురూ 2.97 కోట్లు, షెడ్యూల్ తెగల సంక్షేమానికి 6 శాతం కేటాయింపు రూ 1.19 కోట్లు, మహిళా శిశు సంక్షేమానికి 15 శాతం కేటాయింపురూ 2.97 కోట్లు, అభివృద్ధి పనులకు 23 శాతం కేటాయింపు సమావేశం ఆమోదించింది.

# గ్రామీణ క్రీడలను ప్రోత్సాహించడమే ధ్యేయం : కోర్పు లచ్చయ్యదొర

**గండేపల్లి , మార్చి 15 ( ప్రభాతవార్త )**

తిరునాళ్ళలో యువత చెడు మార్గాలు పట్టకుండా గ్రామీణ క్రీడలను ప్రోత్సాహించడమే ధ్యేయమని సీనియర్ టిడిపి నాయకులు కోర్పు లచ్చయ్యదొర, కామినేని జయశ్రీ, జోగీశ్వరి,రాధిక, శ్రీహరి, దుర్గా ప్రసాద్,గీత లతాలు అన్నారు. గండేపల్లి మండలం సింగరంపాలెం శ్రీశ్రీశ్రీ మందకొండ మాలక్ష్మి అమ్మవారి 25 వ వార్షిక జాతర మహోత్సవములు సందర్భంగా క్రీస్తు శేషులు పెద్ది బాబురావు ఆశయాల సాధనకు 10 తేదీ నుండి 14వ తేదీ వరకు జిల్లా స్థాయి కబడ్డీ, వాలీబాల్ పోటీలు ఫ్లడ్ లైట్లు వెలుతురు లో నిర్వహించారు. వాలీబాల్ పోటీల్లో ప్రథమ స్థానం గాడాల టీమ్కు 15 వేలు నగదు షీల్డ్, ద్వితీయ స్థానం రాజానగరం టీమ్ కు 12 వేలు నగదు షీల్డ్, తృతీయ స్థానం దివాన్



చెరువు టీమ్ కు 9 వేలు నగదు షీల్డ్, నాలుగవ స్థానం నరేంద్రపురం టీమ్ కు ఆరు వేలు నగదు షీల్డ్ అందజేశారు. కబడ్డీ పోటీలలో ప్రథమ స్థానం బావోజీ పేట టీమ్ కు 15 వేలు నగదు షీల్డ్, ద్వితీయ స్థానం పజిల్లాబాద్ టీమ్ కు 12 వేలు నగదు షీల్డ్, తృతీయ స్థానం కు 9 వేలు నగదు షీల్డ్, ఠాకూర్ పాలెం నాలుగవ స్థానం గోకవరం టీమ్ కు ఆరు వేలు నగదు షీల్డ్ అందజేశారు. అఫీషియల్స్ గా శ్రీనివాసరావు , నాగ రాజు, శ్రీనివాసు, మల్లికార్జునరావు, ప్రసాదు ,ఆనంద్,రెడ్డియ్య, అర్జిబాబు,సుధాకర్, అప్పన్న,రాంబాబు, వెంకటేశ్వరావు వ్యవహరించారు.

# పరిసరాల పరిశుభ్రంగా ఉంచుకోవాలి : ఎంపీపీ దొమ్మేటి

**అంబాజీపేట , మార్చి 15 ( ప్రభాతవార్త ) :**

పరిసరాలను శుభ్రతగా ఉంచడం ప్రజలందరూ బాధ్యతగా తీసుకోవాలని ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు అన్నారు. స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా అంబాజీపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పరిసరాల పరిశుభ్రతను శనివారం నిర్వహించారు. ఎంపీపీ వెంకటేశ్వరరావుతో పాటు మండల ఎంపీటీసీల సమాఖ్య అధ్యక్షుడు ముత్తాబత్తుల ప్రశాంత్, ఉందుర్తి నాగబాబు,మైలా ఆనందరావు,చింతపల్లి వెంకటేశ్వరరావులు కార్యాలయ ఆవరణలో పారిశుధ్య పనులు చేపట్టారు. అలాగే స్థానిక



పీహెచ్సీ వైద్యాధికారి కె.ఎన్.శ్రీనివాస్, సిహెచ్ఓ బి.అప్పారావు, సీహెచ్సీ సిబ్బంది ఆధ్వర్యంలో స్వచ్ఛత కార్యక్రమాలను నిర్వహించారు.

# నాలుగు కేంద్రాల్లో పదో తరగతి పరీక్షలు : ఎంఈఓ వెంకటరమణ

**శంఖవరం , మార్చి 15 ( ప్రభాతవార్త ) :**

శంకవరం మండలంలో నాలుగు కేంద్రాల్లో పదో తరగతి పరీక్షలు నిర్వహించనున్నామని మండల విద్యాశాఖ అధికారి సూరిశెట్టి వెంకటరమణ పేర్కొన్నారు మండల కేంద్రమైన శంకవరంలో గల విద్యాశాఖ కార్యాలయంలో శనివారం ఆయన మాట్లాడుతూ పదో తరగతి పబ్లిక్ పరీక్షలు సోమవారం నుండి మార్చి 31 వ తేదీ వరకు జరగనున్నాయని మండలంలో శంఖవరం జిల్లా పరిషత్ హై స్కూల్ శంకవరం మోడల్ స్కూల్ కత్తిపూడి హై స్కూల్ అన్నవరం దేవస్థానం హైస్కూల్ నందు నిర్వహించనున్నామని నాలుగు కేంద్రాల్లో 573 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు అవుతారని పేర్కొన్నారు. పరీక్ష కేంద్రాల్లో పరీక్షల నిర్వహణకు అవసరమైన సిబ్బంది సామగ్రి పరంగా, అన్నిఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు ఉదయం 9.30 నుండి మ.12.45 వరకూ జరుగును. కావున పరీక్షలకు హాజరగు విద్యార్థులు అందరూ విధిగా ఉదయం ఉదయం 8.30 గ.లకే కేటాయించబడిన కేంద్రానికి చేరుకోవాలని,ప్రశాంతంగా పిల్లలు పరీక్ష లకు హాజరయ్యే విధంగా పిల్లల తల్లిదండ్రులు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలనీ కోరారు పదో తరగతి పరీక్షలకు హాజరై విద్యార్థు లు హాల్ టికెట్ చూపిస్తే ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణం చేయవచ్చు అని ఈ సదుపాయాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.



# 'జయకేతనం ' దిగ్విజయం




**పిఠాపురం , మార్చి 15 ( ప్రభాతవార్త ) :**
జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవ వేడుక దిగ్విజయంగా ముగిసిందని, జనసేన పార్టీ ప్రముఖులు వెల్లడించారు.శనివారం పిఠాపురం మండలం కుమారపురం గ్రామంలో ఉన్న గోకుల్ గ్రాండ్ హోటల్ నందు ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో జనసేన పార్టీ ప్రముఖులు మాట్లాడారు.ముందుగా పారిశుధ్య కార్మికులను పవన్ ఆదేశాల మేరకు జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొణిదెల నాగబాబు, ఎమ్మెల్సీ హరిప్రసాద్ సత్కరించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ పిఠాపురం నియోజవర్గ ఇన్చార్జ్ మర్రెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ ఆవిర్భావ సభను జయప్రదం చేసిన ప్రతీ ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు, కుడా చైర్మన్ తుమ్మల రామస్వామి మాట్లాడుతూ ఆవిర్భావ సభ ఎంతో వైభవంగా జరిగిందని, దేశం మొత్తం సభవైపు చూసిందన్నారు. 11 ఆవిర్భావ దినోత్సవ సభలు అధికారంలో లేనప్పుడు చేసుకున్నామని, 12వ ఆవిర్భావ సభ అధికారంలో ఉన్న కూటమిలో భాగస్వామిగా చేసుకోవడంతో విశేషం సంతరించుకుందన్నారు. జనసేన శ్రేణులు అంత ఒకే మాటపై నిలబడి చేసుకున్న సభని,11 ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జరుపుకోవడం,వైకాపాను 11 సీట్లకే పరిమితం చేసిన ఘనత ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు చెల్లిందన్నారు.వైకాపా నాయకులు జనసేన వైపు చూస్తున్నారని, జనసేన స్థాపన నుండి అండగా నిలబడిన జనసైనికులకు కష్ట,నష్టాలు కలగకుండా ఉండేందుకు ఆచి తూచి అడుగులు వేస్తున్నామని,లేకుంటే వైకాపా ఈపాటికి ఖాళీ అయి ఉండేదని ఎద్దేవా చేసారు.పవన్ పని తీరు నచ్చే పిఠాపురం వైకాపా మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు జనసేనలో చేరారన్నారు. టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్ కుమార్ మాట్లాడుతూ పార్టీ బహిరంగ సభ సమావేశం పూర్తి అయ్యాక ప్రాంగణ శుభ్రం కోసం పవన్ కళ్యాణ్ ప్రత్యేక చర్యలు చేపట్టారని, పారిశుధ్య కార్మికుల కష్టాన్ని ఆయన గుర్తించారన్నారు.సభకు వచ్చిన వారికి ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా చర్యలు చేపట్టిన పోలీసులకు, జనసేనకు అండగా ఉన్న ప్రతి ఒక్కరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు పీవీఎస్ఎన్ రాజు,పంచకర్ల సందీప్, చెల్లుబోయిన సతీష్ కుమార్,పిల్లా శ్రీధర్, సూరవరపు సురేష్,చల్లా లక్ష్మి, డాక్టర్ వరలక్ష్మీ, దానం లాజర్ బాబు,తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ కి ప్రత్యామ్నాయ వస్తువులను ఉపయోగించాలి : జిల్లా ఇన్చార్జ్ అధికారి రవి సుభాష్

**అమలాపురం , మార్చి 15 ( ప్రభాతవార్త ) :**
ఒక్కసారి వాడి పారవేసే ప్లాస్టిక్ సంచులకు బదులుగా జ్యూట్, క్లాత్,పేపర్ బ్యాగులను వినియోగించాలని జిల్లా ఇన్చార్జ్ అధికారి పి రవి సుభాష్ పిలుపు నిచ్చారు.శనివారం అమలాపురం పట్టణంలోని రైతు బజార్లో స్వర్ణాంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించి ప్లాస్టిక్ వినియోగించడం వల్ల పర్యావరణానికి జరిగేహానిని వివరించే కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి అధికారి పాల్గొన్నారు.మొదటగా స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞను కార్యక్రమంలో పాల్గొన్న వారిచే చేయించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఒక్కసారి వాడి పారేసే ప్లాస్టిక్ వస్తువుల తయారీ,దిగుమతి, నిల్వ,పంపిణీ,అమ్మకం వాడకంపై నిషేధం విధించిందని ప్లాస్టిక్ వస్తువులకు బదులుగా జూట్, క్లాత్,పేపర్ బ్యాగులను వినియోగించాలని ప్రజలకు సూచించారు.జిల్లా యంత్రాంగం, పట్టణ స్థానిక సంస్థలు,సివిల్ సొసైటీ ఆర్గనైజేషన్లు ప్లాస్టిక్ బదులుగా ప్రత్యామ్నాయ వస్తువులను ఉపయోగించే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.ప్రతినెల మూడో శనివారం మాత్రమే కాకుండా ప్రజలందరూ ప్రతిరోజు స్వచ్ఛతను పాటించాలన్నారు. జిల్లాను పరిశుభ్ర జిల్లాగా తద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని పరిశుభ్రంగా తీర్చేదిద్దే దిశగా కృషి చేయాలన్నారు.జాయింట్ కలెక్టర్ టి నిషాంతి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం స్వర్ణాంధ్ర స్వచంద్ర కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుంద న్నారు.ప్రజలందరూ కూడా కూరగాయలు మార్కెట్లు షాపింగ్లకు వెళ్లేటప్పుడు తమ వెంట జూట్ లేదా కాగితపు బ్యాగులను తీసుకెళ్లాలన్నారు. పరిశుభ్రమైన పచ్చదనంతో కూడిన జిల్లాగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాను తీర్చిదిద్దేలా అందరు కృషి చేయాలని జాయింట్ కలెక్టర్ పిలుపునిచ్చారు.అనంతరం డ్వాక్రా సంఘాల మహిళలు తయారుచేసిన జూట్ బ్యాగులను జిల్లా ఇన్చార్జి అధికారి పరిశీలించారు. సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిషేధం- పునర్వినియోగ వస్తువులను ప్రోత్సహించండి అనే థీమ్తో నిర్వహించిన స్వచ్ఛ్ ఆంధ్ర స్వచ్ఛ దివాస్ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ రెడ్డి సత్య నాగేంద్రమణి, అమ్ముడా చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు, మున్సిపల్ కమిషనర్ కెవిఆర్ రాజు,జిల్లా పౌరసరఫరాల అధికారి ఉదయభాస్కర్,ఏడి మార్కెటింగ్ విశాలాక్షి, మున్సిపల్ కౌన్సిలర్లు స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు అధికారులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్షలకు ఏర్పాటు పూర్తి

**అంబాజీపేట , మార్చి 15 ( ప్రభాతవార్త )**
పదవ తరగతి పరీక్షలు ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు ఏర్పాట్లను పూర్తి చేసినట్లు ఎంఈఓలు కాంద్రేగుల వెంకటేశ్వరరావు, మోకా ప్రకాష్ లు తెలిపారు. దీనికి సంబంధించి శనివారం ప్రెస్ నోట్ విడుదల చేశారు.ఈ నెల 17 నుండి ప్రారంభమయ్యే పరీక్షలు 31 తో ముగుస్తాయన్నారు. అంబాజీపేట మండలంలో మూడు పరీక్షా కేంద్రాల్లో 457 మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నారని తెలిపారు. ఏడు ప్రభుత్వ పాఠశాలలు,నాలుగు ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు 457 హాజరవుతున్నారన్నారు. అంబాజీపేటలో 136, తొండవరం లో 129, పుల్లేటికుర్రు జెడ్పీ హైస్కూల్ 192 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారన్నారు.



పరీక్షల్లో ఎక్కడైనా మాస్ కాపీయింగ్కు పాల్పడితే విద్యార్థులను డిబార్ చేస్తారన్నారు. పరీక్షా కేంద్రంలో అధికారులతో సహా ఎవరూ సెల్ ఫోన్ వాడరాదని ఆదేశించారు. పరీక్షా కేంద్రానికి గంట ముందుగా హాజరు కావాలన్నారు. ఉదయం 9 గంటలకు పరీక్షా కేంద్రానికి చేరుకొని వారికి కేటాయించిన పరిఖ్యా కేంద్రాలలోకి వెళ్లాలన్నారు. వీరుతోపాటు అంబాజీపేట జడ్పీ హైస్కూల్ స్టాఫ్ సెక్రటరీ వెన్నపు వెంకటేశ్వరరావు ఉన్నారు.

# చింతలూరు నూకాంభిక అమ్మవారి జాతర ఏర్పాట్లపై ఎమ్మెల్యే సమీక్ష



**కోనసీమ బ్యూరో , మార్చి 15 ( ప్రభాతవార్త ) :**
చింతలూరు నూకాంభిక అమ్మవారి వార్షికోత్సవం సందర్భంగా ఘనంగా నిర్వహించనున్న ఉత్సవాలకు ప్రత్యేక ఏర్పాట్లు చేసేందుకు వివిధ శాఖల అధికారులతో కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు సమీక్ష నిర్వహించారు.ఆర్డీఓ శ్రీకర్,డీఎస్పీ సుంకర మురళీ మోహన్,అసిస్టెంట్ కమీషనర్ వి సత్యనారాయణ పాల్గొన్న ఈ సమావేశంలో సత్యానందరావు మాట్లాడుతూ ఈ నెల 28 నుండి జరగుతున్న అమ్మవారి ఉత్సవాల సందర్భంగా ప్రత్యేక ఏర్పాట్లు చేసి భక్తులకు మెరుగైన సౌకర్యాలు, భద్రత కల్పించాలని అధికారులను ఆదేశించారు.అమ్మవారి ఉత్సవాల సమయం దగ్గర పడుతుండటంతో ఆలయ ప్రాంగణంలో మరియు, భక్తులు వచ్చే మార్గంలో చేపట్టిన పనులు పూర్తి చేయాలని అధికారులను కోరారు.గతంలో ఎన్నడూ లేని విధంగా అమ్మవారి జాతర మహొత్సవాలను వైభవంగా నిర్వహిస్తున్నామని సత్యానందరావు తెలిపారు. అనంతరం అమ్మవారి ఆలయం ఎదురుగా రూ 12 లక్షలతో షెడ్డు నిర్మాణం చేస్తున్న దాత దాసరి అమ్మిరాజును అభినందించారు.అలాగే వివిధ పనుల నిమిత్తం లక్ష రూపాయలు విరాళం ఇచ్చిన వట్టికూటి సతీష్,రూ 60 వేలు విరాళం ఇచ్చిన చంద్రు శ్రీనులను ఎమ్మెల్యే సత్యానందరావు అభినం దించారు.అనంతరం అమ్మవారిని దర్శించు కుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.ఈ కార్యక్రమం లో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# తూతూ మంత్రంగా జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం

**- అధికారులు లేకుంటే సమస్యలు ఎవరికి చెప్పాలి ?**
**- ఉపాధి హామీ బిల్లులు ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఆమోదం చేస్తున్నారు : ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు ధ్వజం**

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో , మార్చి 15 ( ప్రభాతవార్త ) :**
కాకినాడలో శనివారం జరిగిన ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం తూతూ మంత్రంగా జరపడంపై ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు తనదైన శైలిలో ధ్వజమెత్తారు. తమ జిల్లాల సమస్యల అధికారులకి తెలియపరచాల్సిన విషయాలు అధికారులు లేకుంటే ఎవరికి చెప్పాలంటూ ప్రశ్నించారు. అధికారులతో సమన్వయం లేకుండా సమావేశాలకు పిలవడంపై ఆయన అసహనం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలపై మాట్లాడవలసిన తాము టీ బిస్కెట్లు కోసం మీటింగ్ కు వచ్చినట్లు ఉంటుందని పేర్కొన్నారు. ఇది సరైన విధానాలు కాదని మరొక సారి అధికారులకు గుర్తు చేశారు. ముఖ్యంగా



గ్రామాల్లో ఉపాధి హామీలకు సంబంధించిన బిల్లులు ఆమోదించడంలో కూటమి ప్రభుత్వం కొత్త విధానాలను అవలంబిస్తుందన్నారు. దీనికి సంబంధించి ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు గత జిల్లా మీటింగ్ లో కొత్త విధానాలు ఉన్నాయా అని ప్రశ్నించగా గతలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గైలెన్స్ ప్రకారం అమలు చేస్తున్న విధానాలే ప్రస్తుతం కూడా అమలు చేస్తున్నామని ఎన్ఆర్ఈజీఎస్ అధికారులు తెలిపారు. స్థానికంగా పంచాయతీల్లో ఆ విధానాలకు వ్యతిరేకంగా బిల్లులను భయపెట్టి ఆమోదిస్తున్నారనీ పేర్కొన్నారు. వాస్తవానికి ఉపాధి హామీకు సంబంధించిన బిల్లులు గ్రామసభ ద్వారా గ్రామాల్లో ఆమోదం పొందిన తర్వాత మండలాల్లో ఎంపీటీసీలు కూడా ఆమోదిస్తారన్నారు. తర్వాత జడ్పీటిసిలు జిల్లా పరిషత్ లో ఆమోదించి చివరగా కలెక్టర్ ద్వారా ఆమోదం తెలిపి పనులకు వర్క్ ఆర్డర్ ఇస్తారని తోట త్రిమూర్తులు పేర్కొన్నారు. వీళ్ళ ప్రమేయం లేకుండా స్థానిక కూటమి ప్రజాప్రతినిధులు ఆమోదం లేకపోయినా కొత్త విధానాల ద్వారా వర్క్ ఆర్డర్లు అయిపోతాయని బెదిరించి వర్క్ ఆర్డర్లు పూర్తి చేస్తున్నారనీ ఆరోపించారు. వాస్తవానికి గ్రామస్థాయి నుండి పూర్తిగా ఆమోదం పొందితేనే వర్క్ ఆర్డర్లు రిలీజ్ చేయాలన్నారు. ఈ విషయంపై ఎన్నిసార్లు అధికారులకు మొరపెట్టుకున్న పట్టించుకోవడంలేదని ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. స్థానిక సర్పంచులు ఎంపీటీసీలు ఎంపీపీలు జడ్పీటీసీలు ప్రమేయం లేకుండా బిల్లులు ఆమోదం చేసేటప్పుడు ఈ వ్యవస్థలు ఎందుకని తన అసహనాన్ని వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఇంటర్ పరీక్షలు జరుగుతున్న తరుణంలో విద్యార్థులకు ప్రైవేటు విద్యా సంస్థలు హాల్ టికెట్స్ ఇవ్వడం లేదని ధ్వజమెత్తారు. విద్య సంబంధిత అధికారులు పూర్తిస్థాయిలో జోక్యం చేసుకుని విద్యార్థుల సంవత్సర చదువును వృధా కాకుండా ఫీజులు కట్టకపోయినా హాల్ టికెట్స్ ఇప్పించాల్సిందిగా కోరారు. అవసరమైతే సర్టిఫికెట్స్ ఇచ్చేటప్పుడు ఫీజులు పూర్తిస్థాయిలో కట్టించుకుని ఇవ్వచ్చునని గుర్తు చేశారు. విద్యార్థుల జీవితాలతో విద్యా వ్యవస్థలు చెలగాట మాడవద్దని హితవు పలికారు.

## రాజమండ్రి రైల్వే చీఫ్ క్రూ కంట్రోలర్గా పి శ్రీనివాసరావు



**రాజమహేంద్రవరం,మార్చి 15 (ప్రభాతవార్త )**
దక్షిణ మధ్య రైల్వే రాజమండ్రిలో చీఫ్ క్రూ కంట్రోలర్ గా శ్రీనివాసరావు శనివారం బాధ్యతలు స్వీకరించారు. రాజమండ్రి కార్యాలయంలో ఇంతవరకు ఇదే పదవిలో ఉన్న బీవీ బీకే రెడ్డి స్వచ్ఛందంగా పదవి విరమణ చేయడంతో ఆయన నుంచి శ్రీనివాసరావు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా 37 సంవత్సరాల నుంచి రైల్వేలలో వివిధ హోదాల్లో పని చేసి ప్రమోషన్ పై ఈ పదవిలోకి వచ్చినట్లు తెలిపారు. తన పరిధిలో సుమారు 800 మంది లోకో పైలట్లు, అసిస్టెంట్ లోకో పైలట్లు, ఇతర అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు పనిచేస్తున్నారన్నారు. ఉన్నతాధికారులు, క్రింది స్థాయి ఉద్యోగులతో సమన్వయం చేసుకుంటూ తన విధులను సమర్థ వంతంగా నిర్వహిస్తానని శ్రీనివాసరావు తెలిపారు.

## భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలి : ఎమ్మెల్యే బండారు



**కోనసీమ బ్యూరో , మార్చి 15 ( ప్రభాతవార్త ) :**
అత్యంత శోభాయమానంగా,భక్తుల కోర్కెలు తీర్చే స్వామి వారిగా విరాజిల్లుతున్న ఆత్రేయపురం మండల వాడపల్లి వెంకటేశ్వర స్వామివారి దర్శనానికి ప్రతి శనివారం భక్తులు భారీగా తరలి వస్తున్నారని తగు ఏర్పాట్లను పరిశీలించేందుకు కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు రంగంలోకి దిగారు.

స్వామి వారి దర్శనానికి వచ్చే భక్తుల క్యూ లైన్ లను పరిశీలిం చారు.ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటంతో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.అలాగే భక్తులకు త్వరిగతిన దర్శనం కల్పించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.క్యూ లైన్లలో ఉన్న భక్తులను కలసి దర్శన ఏర్పాట్లలో ఉన్న లోటు పాట్లను తెలియజేయాలని,అలాగే భక్తుల సూచనలు, సలహాలను తీసుకుంటామని సత్యానందరావు స్పష్టం చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటామని, భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే సత్యానందరావు వెల్లడించారు.అనతరం స్వామి వారిని దర్శించు కుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


## శక్తి యాప్తో మహిళలకు రక్షణ



**రాజమహేంద్రవరం , మార్చి 15 ( ప్రభాతవార్త ) :**
కూటమి ప్రభుత్వం మహిళల భద్రతకు మహిళ దినోత్సవం నాడు శక్తి యాప్ ప్రారంభించారని రాజమహేంద్రవరం పార్లమెంట్ మహిళ కమిటీ అధ్యక్షురాలు మాలే విజయలక్ష్మి అన్నారు. స్థానిక ప్రెస్ క్లబ్లో నగర మహిళ కమిటీ అధ్యక్షురాలు కోసూరి చండీప్రియతో కలిసి ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ గత ప్రభుత్వంలోని దిశ యాప్లా కాకుండా అధునాతన భద్రతా ఫీచర్లను శక్తి యాప్ ఏర్పాటు చేశారన్నారు. వన్ టచ్ ఎస్ఓఎస్ బటన్ నొక్కిన వెంటనే పోలీసులను అలర్ట్ చేసి సహాయం అందిస్తుందని వివరించారు. షేక్ ట్రిగర్ - హ్యాండ్ గెస్టర్ ఎస్ఓఎస్ యాప్ ఓపేన్ చేయకుండానే ఎస్ఓఎస్ అలర్ట్ పంపించవచ్చని సూచించారు. పోలీసు అధికారులు తక్షణమే స్పందించేందుకు దోహదం చేస్తుందన్నారు. జగన్ పాలనలో గడిచిన ఐదేళ్లలో సున్నా వడ్డీ రుణాల పరిమితి రూ. 3 లక్షలు అయితే చంద్రబాబు ప్రభుత్వం దానిని రూ. 5 లక్షలకు పెంచిందన్నారు. దీనిలో కోసూరి చండీప్రియ మాట్లాడుతూ 2024-25 బడ్జెట్ లో సున్నా వడ్డీ పథకానికి రూ. 1,250 కోట్లు కేటాయించాదన్నారు. ప్రభుత్వం పెట్టుబడి రాయితీ 35% నుంచి 45% కు పెంచిందన్నారు. దీనిలో ప్రభుత్వం మహిళా సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ 2025 -26 బడ్జెట్ లో మహిళా శిశు సంక్షేమానికి రూ. 4332 కోట్లు కేటాయించారని, అంగన్వాడీల జీతాలు చంద్రన్న రూ. 6,300 ఉంటే రూ. 1000 పెంచాలన్నారు. దీనిలో పార్టీ మహిళలు తురకల నిర్మల, బోను ఈశ్వరి, మీసాల నాగమణి, కానేటి కృపామణి, బర్ల గిరిజ, లక్ష్మి, లీలావతి, మోతా నాగలక్ష్మి, తుల్లి పద్మ పాల్గొన్నారు

## పిల్లల పాలిట తండ్రే కాలయముడు

**- ఇద్దరు కుమారుల్ని చంపి ఫ్యాన్కు ఉరేసుకు ని ఆత్మహత్య**
**- రమణయ్యపేటలో విషాద సంఘటన**



**కాకినాడ రూరల్ , మార్చి 15 ( ప్రభాతవార్త ) :**
కంటికి రెప్పల కాపాడవలసిన కన్న తండ్రే కాలయముడై అత్యంత పాశావికంగా అంతమొందించి తాను కూడా ఫ్యానుకు ఉరివేసుకుని ఆత్మ హత్య కు పాల్పడ్డాడు. ఈ సంఘటన రమణయ్యపేట గ్రామం తోట సుబ్బారావు నగర్ లో చోటుచేసుకుంది. సర్పవరం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ ఓఎన్ జి సి లో ఉద్యోగం చేస్తున్న పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం కు చెందిన వానపల్లి చంద్ర కిషోర్ (37) భార్యా పిల్లలతో ఓ అపార్ట్మెంట్లో నివసిస్తున్నాడు. పిల్లలు జోషి (7) నిఖిల్ (6) భార్యతో కలిసి ఓఎన్జిసి కార్యాలయం వద్ద హెూలీ పండుగ వేడుకలలో పాల్గొన్నారు. అక్కడ భార్యను ఉండమని చెప్పి పిల్లలను తీసుకుని ఇంటికి వచ్చి పిల్లలకు కళ్ళకు గంతలు కట్టి కాళ్ళు చేతులు తాళ్లతో కట్టేసి బకెట్ నీటిలో మంచి ఊపిరి ఆడకుండా చేసి హతమార్చాడు. తరువాత బెడ్రూంలో ఫ్యానుకు చున్నీతో ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఎంతసేపటికి భర్త,పిల్లలు రాకపోవడంతో భార్య ఫోన్ చేసినప్పటికీ సమాధానం రాలేదు. ఓ ఎన్ జి సి సిబ్బందితో కలిసి భార్య ఫ్లాట్ కు వచ్చి బలవంతంగా కిటికీ తలుపులు తెరిచి చూడగా చంద్ర కిషోర్ బెడ్రూంలో ఉరి వేసుకుని, పిల్లలు బాత్రూంలో విగతా జీవులుగా పడి ఉన్నారు. భర్త పిల్లలు ను చూసి భార్య తనూజ స్పృహ తప్పి పడి పోయింది. సర్పవరం ఎస్ ఐ శ్రీనివాస్ కుమార్ కేసు నమోదు చేశారు. సిఐ పెద్దిరాజు విచారణ చేపట్టారు. బెడ్రూంలో సూసైడ్ నోట్ ను పోలీసులు కనుగొన్నారు. పిల్లలు సరిగ్గా చదవడం లేదని మనస్థాపం చెంది అంతమొందించానని నోట్ లో ఉన్నట్లు తెలిసింది.

# ఎఫ్ఆర్వో పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో , మార్చి 15 ( ప్రభాతవార్త ) :**
ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఏపీపీఎస్సీ) ఈ నెల 16, 17 తేదీల్లో రెండు రోజుల పాటు నిర్వహించనున్న ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్స్ కంప్యూటర్ బేసిడ్ పరీక్షలకు సంబంధించి శనివారం పరీక్షా కేంద్రాన్ని కాకినాడ డీఆర్వో జై వెంకట్రావు పరిశీలించారు. కాకినాడ ఎస్.అచ్చుతాపురం ఆయాన్ డిజిటల్ జోన్ సాఫ్ట్ టెక్నాలజీస్ పరీక్షా కేంద్రాన్ని డీఆర్వో వెంకటరావు.కాకినాడ ఆర్డీవో ఎస్ మల్లి బాబు ఇతర అధికారులతో కలిసి తనిఖీ చేశారు. అనంతరం కలెక్టరేట్ లో ఆయన ఏపీపీఎస్సీ అధికారులు, వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏపీపీఎస్సీ ఆధ్వర్యంలో జిల్లాలో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్స్ కంప్యూటర్ బేసిడ్ పరీక్షలు ఈనెల 16న ఉదయంగం 9:30 ల నుంచి మధ్యాహ్నంగం 12.00 ల వరకు 655 మందిబీ 17వ తేదీ ఉదయంగం 9.30 ల నుండి గం 12.00 ల వరకు, మధ్యాహ్నంగం 2.30 ల నుండి గం 5.00 ల వరకు 464 మంది ఈ పరీక్షలకు హాజరవుతారని డీఆర్వో వెంకటరావు తెలిపారు. ఈ పరీక్షలు ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని డీఆర్వో తెలిపారు. ఈ పరీక్షలను నిర్వహణను పరిశీలించేందుకు టాస్క్ ఫోర్స్ టీమ్స్ ఏర్పాటు చేయడం జరిగిందని, పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించడం జరిగిందన్నారు. ఈ పరీక్షలకు అంతరాయం లేకుండా నిరంతరాయంగా విద్యుత్ సరఫరా ఉండే విధంగా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పరీక్ష కేంద్రాల వద్ద మెడికల్ టీంను ఏర్పాటు చేయడం జరిగిందని, పరీక్షా కేంద్రాల్లోకి అభ్యర్థులతో పాటు ఎటువంటి ఎలక్ట్రానిక్ వస్తువులు అనుమతించడం జరగదని ఆయన స్పష్టం చేశారు. పరీక్షలు నిర్వహించే రోజున పరీక్ష కేంద్రాలకు స్పెషల్ బస్సులు ఏర్పాటు చేయాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. సమావేశంలో ఏపీపీఎస్సీ అధికారులు, శాఖ జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408.
RNI No.64863/96,"Editor : *Damerla Sai Baba, *Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

